

సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్న శ్రీనుయాదవ్

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

నందిగామ, మార్చి 6: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయని నందిగామ గ్రామానికి చెందిన యువనేత కేశమోని శ్రీనుయాదవ్ అన్నారు. నందిగామ గ్రామంలోని దేవాలయాలు, మసీదులు, ముఖ్యకూడళ్లలో శ్రీనుయాదవ్ సొంత ఖర్చులతో సీసీ కెమెరాలు ఏర్పాటును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాలు, మారుతియాదవ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

ఆమనగల్లు, మార్చి 6: మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గుమ్మకొండ సాయిరెడ్డి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు గురువారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ తరపున రూ. 6వేల ఆర్థిక సాయం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్‌గౌడ్, నాయకులు రాములు, రమేశ్‌నాయక్, భాస్కర్, శివకుమార్, గణేశ్, జగన్, వెంకటేష్, యాదయ్య, గణేశ్ నాయక్ ఉన్నారు.

8న ఉచిత వైద్య శిబిరం

చేవెళ్లటౌన్, మార్చి 6: పట్నం మహేందర్‌రెడ్డి దవాఖానలో ఈ నెల 8వ తేదీన రొమ్ము, సైర్వైకల్ క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు దవాఖాన సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పట్నం మహేందర్‌రెడ్డి దవాఖానలో రొమ్ము, సైర్వైకళ్ క్యాన్సర్‌పై ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఉచితంగా మమ్మోగ్రామ్, పాప్ స్మియర్ టెస్టులు చేయనున్నట్లు పేర్కొన్నారు.

మార్చి 31లోపు ఇంటి పన్నులు చెల్లించాలి

మొయినాబాద్, మార్చి6 : మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఇంటి పన్నులు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 8 గ్రామాల్లో కలిపి రూ.3 కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. రూ.2 కోట్ల వరకు సన్నులు వసూలు చేయాల్సి ఉందన్నారు. ఈ నెల 31 వరకు ఇంటి పనులు చెల్లించాలని సూచించారు.

కాంగ్రెస్‌కు ప్రతికూల ఫలితాలు

మొయినాబాద్, మార్చి 6 : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు ఎం మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికలు దానికి ప్రధాన నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడం వల్లనే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని చెప్పారు.

నేడు హైతాబాద్ పాఠశాలలో మహిళా దినోత్సవం

షాబాద్, మార్చి 6: నేడు షాబాద్ మండలంలోని హైతాబాద్ పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్‌స్పన్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ భద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు.

మోతమోగుతున్న ఎల్ ఆర్ఎస్ టోల్ ఫ్రీ నంబర్

సిటీబ్యూరో: 'మియాపూర్‌లో నివాసం ఉండే రఘుబాబు ఐదేళ్ల కిందట పటాన్‌చెరూ సమీపంలో 242 గజాల విస్తీర్ణంలో ఉండే ప్లాట్‌ను కొనుగోలు చేశారు. అవగాహన రాహిత్యంతో ఎల్ఆర్ఎస్ సమయంలో వ్యక్తిగతంగా దరఖాస్తు చేయలేదు. తాజాగా దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించినా ఏ అధికారిని కలవాలో తెలియక... హెచ్ఎండీఏ టోల్ ఫ్రీ నంబర్‌ను ఆశ్రయించే ప్రయత్నం చేశారు. అయితే ఉదయం నుంచి టోల్ ఫ్రీ నంబర్‌కు ప్రయత్నిస్తున్నా.. ఒక్కసారి కూడా కలిసే అవకాశం రాలేదని వాపోయాడు.' లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీంతో ఇలా ఇబ్బందులు పడుతున్న వారెందరో.. ఇప్పటికే అస్పష్టమైన విధానాలు, పాలనపరమైన సందేహాలతో ఆ ప్రక్రియనే గందరగోళంగా మారిన నేపథ్యంలో... దరఖాస్తుదారుల సందేహాలను నివృత్తి చేసే వేదిక లేక తలలు పట్టుకుంటున్నారు. మార్చి 31లోపే 25శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ చెల్లించే వెసులుబాటు కల్పించినా ప్రభుత్వం... అందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లపై దృష్టి పెట్టలేకపోయింది. హెచ్ఎండీఏ పరిధిలో దాదాపు 8లక్షలకు పైగా ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాగా, దరఖాస్తుదారులకు మెరుగైన సేవలు అందించేందుకు 1800599838 ఎల్ఆర్ఎస్ టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రెండు రోజుల వ్యవధిలోనే 500కు పైగా కాల్స్ వచ్చాయి. 25.60 లక్షల మంది ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు చేసుకుంటే ఇప్పటి వరకు 15000 మంది మాత్రమే ఫీజులు చెల్లించినట్లు అధికారులు తెలిపారు.

షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

సజావుగా రెండోరోజు..

షాద్‌నగర్‌టౌన్, మార్చి 6: షాద్‌నగర్ పట్టణంలోని నాలుగు కళాశాలతో పాటు కమ్మదనం గురుకుల, మొగిలిగిద్ద కళాశాలలో కేంద్రాల ఎగ్జామ్స్ కొనసాగాయి. 1632మంది సాధారణ విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉన్నప్పటికీ 1569మంది విద్యార్థులు హాజరు కాగా, 63మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదే విధంగా 408మంది ఒకేషనల్ విద్యార్థులకు 380మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరు కాగా, 28మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు కస్టోడియన్ వి. శ్రీకాంత్ తెలిపారు.

కేశంపేటలో ఏడుగురు గైర్హాజరు..

కేశంపేట : కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సెంటర్‌లో 167మంది పరీక్ష రాయాల్సి ఉండగా, ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ మల్లేశ్ తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని సిట్టింగ్ స్క్వాడ్స్ ప్రశాంత్, శివకుమార్ సందర్శించారన్నారు.

ఆమనగల్లు పట్టణంలో..

ఆమనగల్లు : ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పరీక్షా కేంద్రంలో మొత్తం 236 మందికి గానూ ముగ్గురు గైర్హాజరయ్యారని పర్యవేక్షకులు మాధవరావు, అనంతరెడ్డి తెలిపారు.

కొనసాగిన ఇంటర్ పరీక్షలు
పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు

షాద్‌నగర్‌లోని పరీక్ష కేంద్రం వద్ద హాల్‌టికెట్ నంబర్‌ను సరి చూసుకుంటున్న విద్యార్థులు

ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలో గురువారం నిర్వహించిన బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనకు మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొని పూజలు చేశారు. ఆయన వెంట నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్‌చైర్మన్ నరేందర్, మాజీ సర్పంచ్ సాయిప్రసాద్, యాదయ్య, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ ఉన్నారు. అదే విధంగా మండల పరిధిలోని బైర్ఖాన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన లక్ష్మీనర్సింహస్వామి కల్యాణోత్సవంలో గురువారం మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు నేతలు సన్మానించారు.

- షాద్‌నగర్‌రూరల్ / కేశంపేట మార్చి 6

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, మార్చి 6: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 33 కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెక్కులు అందజేవారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రియాంకగౌడ్, తహసీల్దార్ రాజేశ్వర్, ఆర్ఐ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ముకృష్ణ, కుమారస్వామిగౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాంరెడ్డి, ఏఎమ్‌సీ డైరెక్టర్ నర్సింహ, నాయకులు నర్సింహ, శ్రీశైలం, యాదగిరిగౌడ్, సీతారం, కృష్ణగౌడ్, విగ్నేశ్‌రెడ్డి, శివశంకర్, శ్రవణ్, సములయ్య, వేణుగోపాల్, రాజలింగంగౌడ్, జ్ఞానేశ్వర్, రమేశ్, వెంకట్‌చారి పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులు వేయించాలి

మండల పశువైద్యాధికారి స్ఫూర్తి

కొత్తూరు, మార్చి 6: దూడలకు నట్టల నివారణ మందులు వేయించాలని కొత్తూరు మండల పశువైద్యాధికారి స్ఫూర్తి అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని కుమ్మరిగూడలో గురువారం ఉచిత గర్భకోశ వ్యాధులు చికిత్స శిబిరం నిర్వహించారు. ఇందులో పశువులకు వివిధ రకాల చికిత్సలు అందించారు. అంతేకాకుండా 40 పశువులకు చికిత్సలు, 32 దూడలకు నట్టల నివారణ మందులు వేయించారు. కార్యక్రమంలో శేఖర్, రాజు, కిషన్‌నగర్ పశువైద్య సిబ్బంది శ్రుతి, కృష్ణ, రవి, రాజు, బుచ్చిలింగం, పాడి రైతులు రామకృష్ణ, బండారి, యాదయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

పంట పొలాల్లో మంటలు

పెద్దఅంబర్‌పేట, మార్చి 6: మున్సిపాలిటీ పరిధి పెద్దఅంబర్‌పేట నుంచి పసుమాములకు వెళ్లే దారిలో సబ్‌స్టేషన్ సమీపంలో గురువారం సాయంత్రం తర్వాత ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చుట్టు పక్కల కాలనీలు ఉండగా.. పక్కన పంట పొలాలు, ఖాళీ స్థలాలు ఉన్నాయి. పంట పొలాల వద్ద ప్రమాదవశాత్తు చెలరేగిన మంటలు పెద్దగా మారాయి. దట్టమైన పొగ రావడంతో చుట్టు పక్కల కాలనీల ప్రజలు ఉలిక్కి పడ్డారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. హయత్‌నగర్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైరింజిన్ సాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

పెద్దఅంబర్‌పేట: ఎగిసి పడుతున్న మంటలను ఆర్పుతున్న పోలీసులు

అగ్నికి ఆహుతైన కందిపంట

షాద్‌నగర్ : చేతికొచ్చిన కొందిపంట అగ్నికి ఆహుతైన ఘటన ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కొండన్నగూడ గ్రామంలో గురువారం వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన పాపయ్యయాదవ్ తనకున్న నాలుగెకరాల భూమిలో కంది పంటను సాగు చేశాడు. సమీప పొలంలోని రైతు తన పొలాన్ని చదును చేసే క్రమంలో వ్యర్థాలకు నిప్పంటించాడని, ఒక్కసారిగా మంటలు చెలరేగి పాపయ్యయాదవ్ సాగు చేసిన కంది పంటకు వ్యాపించడంతో పంట పూర్తిగా దెబ్బతిందన్నారు. పంట విలువ రూ.1.50లక్షల వరకు ఉంటుందని, ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని రైతు పాపయ్యయాదవ్ వేడుకున్నాడు.

అగ్నికి ఆహుతైన కందిపంట

హోటల్‌లో గ్యాస్ లీకై చెలరేగిన మంటలు

షాబాద్ : ప్రమాదవశాత్తు ఓ హోటల్‌లో గ్యాస్ లీకై మంటలు చెలరేగిన ఘటన షాబాద్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండలంలోని కుమ్మరిగూడ గ్రామానికి చెందిన మ్యాగూడెం నర్సింహులు కొద్ది రోజులుగా షాబాద్‌లోని ప్రభుత్వ దవాఖాన పక్కన బిర్యాని హోటల్ నడిపిస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం హోటల్‌లో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ లీకై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన చుట్టుపక్కల వారు అక్కడికి వచ్చి మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. హోటల్‌లో ఉన్న సామగ్రి కాలిపోయిందని యజమాని నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశాడు.

షాబాద్‌లో ఓ హోటల్‌లో మంటలు చెలరేగుతున్న దృశ్యం

ఔటర్ రింగురోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

మొక్కలకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్‌ను ఢీకొట్టిన కారు

ఇద్దరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

ఆదిబట్ల, మార్చి 6 : ఔటర్ రింగు రోడ్డుపై గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి చెందగా, ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన ఆదిబట్ల పోలీస్‌స్టేషన్‌పరిధిలో జరిగింది. ఆదిబట్ల ఎస్ఐ వెంకటేష్ వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా, చిందనిబావి మండలం, పెక్కెం గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి(45), కె.రవీందర్‌రెడ్డి (50) నగరంలో నివాసం ఉంటున్నారు. వీరు గురువారం ఉప్పల్‌లో తమ బంధువుల పెళ్లికి వెళ్లి తిరిగి బొంగుళూరు నుంచి తుక్కుగూడ వైపు తమ కారులో వెళుతున్నారు. ఔటర్ రింగు రోడ్డు పై రావిరాల ఎగ్జిట్ నెంబర్ 13 వద్ద మొక్కలకు నీళ్లు పోస్తున్న వాటర్ ట్యాంకర్‌ను వెనుకాల నుంచి ఢీకొట్టారు. దీంతో కారులో ప్రయాణిస్తున్న కె రవీందర్‌రెడ్డి(50) కొంగర కలాన్ గ్రామానికి చెందిన మొక్కలకు నీళ్లు పోస్తున్న వాటర్ మ్యాన్ చెనమోని రాములు(55) అక్కడికక్కడే మృతి చెందారు. బత్తిని కృష్ణారెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వ్యక్తుల మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ప్రమాదంలో నుజ్జునుజ్జైన కారు

ఎల్ ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోండి

ఎంపీడీవో మాధురి

ఆమనగల్లు, మార్చి 6: ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు చేసుకున్న వారందరూ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కుసుమ మాధురి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020 సంవత్సరంలో రూ.వెయ్యి చెల్లించి ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న మండలంలోని 13 గ్రామ పంచాయతీల దరఖాస్తుదారులు 25 శాతం రాయితీతో డబ్బులు చెల్లించి అనధికారిక లేఅవుట్లలోని తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం మార్చి 31 వరకు అవకాశం కల్పించిందని ఆమె పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చాలి

యాచారం, మార్చి6: ప్రజలకు ఇచ్చిన హామీలన్ని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య డిమాండ్ చేశారు. మండలంలోని ధర్మన్నగూడ గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఇంటింటి సర్వేలో సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.. 420హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం వెంటనే ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, రైతుభరోసా, రైతురుణ మాఫీ, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గృహజ్యోతి పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. వేసవిలో ప్రజలకు సరిపడా తాగునీరు అందించాలని ఆయన కోరారు. ప్రజాసమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో ఇకపై ప్రభుత్వంపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



ఇంటింటికీ సర్వే నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

ఆడిట్ రిపోర్టులను పరిశీలించాకే ఫీజులు ఖరారు చేయాలి

అటానమస్ పేరుతో వ్యాపార కేంద్రాలుగా మారుతున్న ఇంజినీరింగ్ విద్యాసంస్థలు

ఎస్ఎఫ్ఐ రంగారెడ్డిజిల్లా కార్యదర్శి శంకర్

ఇబ్రహీంపట్నం, మార్చి 6 : ఇంజినీరింగ్ కళాశాలలు, ఫీజులు, డొనేషన్ల పేరుతో కోట్లాది రూపాయలను వసూలు చేస్తూ కూడా విద్యార్థులను ఎటూ కాకుండా చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డిజిల్లా కార్యదర్శి శంకర్ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన సమావేవంలో ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో నాణ్యమైన విద్యను అందించకుండా, విద్యార్థులకు సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా మళ్లీ ఫీజులు పెంచాలని ప్రభుత్వాన్ని కోరడం సరైంది కాదన్నారు. ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ.. డొనేషన్ల పేరుపై కోట్లాది రూపాయల దోపిడీకి వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయని ఆరోపించారు. ఏఐసీటీఈ నిబంధనలు పాటించకుండా.. జేఎన్‌టీయు నామ్స్‌ను గాలికి వదిలేస్తున్నారన్నారు. ప్రభుత్వం వాటిపై పర్యవేక్షణ చేయకుండా.. చర్యలు తీసుకోకపోవటం ద్వారానే యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు. నామమాత్రపు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ విద్యార్థులను మోసం చేస్తున్న అటానమస్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆడిట్ రిపోర్టు క్షుణంగా పరిశీలించాకే ఫీజులు నిర్ణయించాలని, తప్పుడు రిపోర్టు చేసిన కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని, ఫీజులు దోచుకుంటున్న అటానమస్ కళాశాలలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, వంశీ, వేణు, అజయ్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి శంకర్

దుర్వాసన భరించలేం..

మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారంలోని స్మశానవాటిక వద్ద ప్రధాన రహదారిపై మురుగు పొంగుతున్నది. కంపు వాసన వస్తున్నదని వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి, మురుగు సమస్యను తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు.

- పెద్దఅంబర్‌పేట, మార్చి 6

కొందుర్గు మండల కేంద్రంలోని 7వ వార్డు పోచమ్మ ఆలయానికి వెళ్లే దారిలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో రహదారిపై నీరు ప్రవహిస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో దుర్వాసన వెదజల్లుతుండడంతో ఆ దారిగుండా వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారని వాపోయారు. అధికారులు స్పందించి రహదారిపై మురుగునీరు ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- కొందుర్గు, మార్చి 6

పుస్తెమెట్టెల ప్రదానం

మొయినాబాద్, మార్చి6 : పంచాయతీ ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు ఏండ్ల నుంచి పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు పుస్తెమెట్టెల ప్రదానం చేస్తున్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు స్వప్నఅంజయ్యగౌడ్ దంపతులు గ్రామానికి చెందిన కృష్ణ, పద్మ దంపతుల ప్రథమ పుత్రిక వివాహానికి గురువారం పుస్తెమెట్టెలు ప్రదానం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ పదవీకాలం అయిపోయినప్పటికీ పుస్తుమెట్టెలు బహూకరిస్తున్నారు. ఇప్పటి వరకు 27 మంది ఆడ పిల్లల వివాహాలకు అందజేశారు.